మా స్నేహితుడు చంద్రం పెళ్లికి వెళ్లి వస్తూ దోవలో ఉన్న మామయ్య గారి ఊరు వెళ్లాను. నేను చేరేసరికి మధ్యాహ్నం రెండుగంట లయింది. ఎండ కూడా రవంత తీవ్రంగానే ఉందేమో ఊరంతా మ[illegible] నిద్దురలో ఒక్క కునుకు తీస్తోంది. మ[illegible] గార్యవాళ్లు బాగా కలిగినవాళ్ళు. ఆయనకు డబ్బంటే ఒకమాదిరి చులకన. మన కో[illegible]ం డబ్బు పుట్టింది కాని, డబ్బుకోసం మనం పుట్టాము అనే రకం మనిషి. మా తాతయ్య ఆ జిల్లాకంతా పోతుబరిఅయినా, తన జీవితమంతా నేలకు ఒత్తిడున్న పాత ఇంటిలోనే గడిపాడు. కాని మామయ్య ఊహాలు వేరు. తాతయ్య అంటే బీదవాడుగా పుట్టి, కష్టపడి, గొప్పవాడయ్యాడు. మరి మామయ్యో! ఆయన యీ గడ్డమీద పడేసరికే తాతగారికి సిరి అందుకుంది. అందుకనే పెద్ద వయస్సులో పుట్టిన యీ బిడకు, లక్ష్మీప్రసాదు అని పేరు పెట్టాడు. మామయ్య తరహా అంతా వేరు. ఆయన చూపులు ఆలోచనలు ఎప్పుడు అందరికంటె ఎన్నో అంతస్థులు దాటి ఉండేవి.

తనకు నలభై సంవత్సరాల వయస్సులో మైనారిటీ వెళ్ళగానే, అంటే, ఎనభై సంవత్సరాల వయస్సున, తాతయ్య అవతారం చాలించి "హరీ!" అని అనగానే, ఇంత కాలం, కనబడకుండా తనని, కట్టేసి వుంచిన శృంఖలాలను, అన్నింటిని, ఒక్కుమ్మడి మామయ్య తెగనరికి, తాత పేరు, తరతరాల నిలిచి, తనకు, తన వాడకు, శాశ్వతమైన కీర్తి తెచ్చేటందుకు, ఒక బ్రహ్మాండమైన భవంతి-ఎవరికి ఆ పరగణాలో లేనటువంటిది, అంటే అదేం, పూర్వం రాజులు, మహా

దక్షిణానాయకుడు

మల్లాది సూరిబాబు

రాజులు, రాజకుమార్తెలమీద కోపం వచ్చి నప్పుడు, ఊరి పొలిమేరలకు నాలుగుకోసుల దూరంలో, నట్టడవిలో, చీమలు దూరని చిట్టడవిలో కట్టించిన ఒంటి స్తంభం మేడ కాకపోయినా అదే పక్కలో, ఒకటికి పది స్తంభాలు పెట్టి, అందానికి అందం, బలానికి బలం, ఉండేటట్టు మొసాయిక ఫ్లోరింగ్, నకిలీ పాలరాతి గచ్చులతో "సుందరవిలాస్" భవనాన్ని నిర్మించగానే అందమైన భవనం కనుక అలా పేరు పెట్టాడని మేమంతా సంబరపడితే, గృహప్రవేశానికి, రెండు రోజు లుందనగా, యింటికి "సుందర విలాస్" అని పేరు పెడుతున్నానని, మామయ్యా అమ్మమ్మ తో అనేసరికి, ఆవిడ "ఏళ్లు మీదపడ్డా పాడు బుద్ధులు పోలేదు" అని సణుక్కుంటున్నట్టు విసుగ్గా అనేసరికి, మేమంతా అర్థంకా రిచ్చపడి,

"ఏమా పాడుబుద్ధులు? ఏమాకథ?" అని అడిగే సాహసం లేక, పోనీ సాహసం చేసి అడిగినా ఆ మూసకాళ్ల ముదుసలి సరైన సమాధానం చెబుతుందనే నమ్మకం లేక, ఒక టికి రెండుసార్లు తటపటాయించినా అసలు సంగతి తెలుసుకుందా మనేకుతూహలంమాట

సన్న గిలక, చిట్టచివరకు, ఎట్టకేలకు ధైర్యం చిక్కబట్టుకుని వెన్నెల వెర్రిగా కాసే వేళ మామయ్యనే కదిపి చూసేసరికి ఆయన కాలుస్తున్న చుట్ట చేతబట్టి చుక్కలవంక చూపులు సాచి,

"దాని దుంపతెగ అది శూద్రమనిషి అయిపోయింది కాని లేకపోతేనా?"

"లేకపోతే?"

"అయినా ఎందుకులే. కుర్రకుంకవి నీకు యీ విషయాలు."

"కుర్రకుంకని కానులే మామయ్యా"

"కుర్రకుంకవు కావా? అయితే నేనడిగే చిన్న ప్రశ్నకు సమాధానం చెప్పు"

"సిద్ధమే"

"ఏళ్లెన్నిరా అల్లుడా నీకు?"

"పదెనిమిది"

"నీమొగసిరి తెలిసిన సుందరులెందరురా?"

"అదేం ప్రశ్న మామయ్యా?"

"ఎందుకని?"

"అటువంటి విషయాలు ఇతరులతో ఎల్లా చెప్పడం?"

"నేనూ అదే మాట అంటే?"

"నీ విషయం వేరు. నేను ఎవ్వరితో చెప్పనుగా?"

"చెబితే నాకు భయమనుకున్నావా? అయినా తెలుసుకుందామని మనస్సుపడుతున్నావు గనుక చెబుతానులే. కూతవేటు దూరంలో ఎక్కడా కొంతలు లేరుగా"

"లేరు."

"పదువాలుగుజన్మలు, నా నీడ వదలనని, మొండిపట్టు పట్టిన ఆ చిన్నది?"

"అత్తయ్య గుడికి వెళ్లింది. ప్రొద్దు పోతే గాని రాదు. త్వరగా చెప్పు"

"తొందరపడితే ఎల్లాగురా అబ్బీ! ఇటువంటి విషయాలలో ఎంత ఓర్పుఉంటే అంత లాభం"

"అయితే నేనిహ మాట్లాడనులే"

"అంటే రాయిలాగా కూర్చోమని కాదు. అనువైనచోట ఊకొడుతూ ఉండు."

"ఊ."

మొదలు పెట్టావు. అయితే చెబుతాను విను. అనగా అనగా ఆలనాడు లక్ష్మీప్రసాదు అని ఒక మంచి అందమయిన కుర్రవాడు వుండేవాడు. అమ్మకు, నాన్నకు ఒక్కడే మొగబిడ్డ. ఇహనేం లోటులేని గారాబం. వాడికి ఉన్న పని అల్లా దోవన పోయే పడుచు పిల్లలని కవ్వించడం— సరసంగా నేలే-కవ్వించడం, వాళ్ళ చేత, బిగ్గరగానో, మెమ్మదిగానో తిట్లు తినడం, లేకపోతే, పిల్లది రవ్వంత చిటపట కోపంతో అంటున్నట్టుగా, చనువుగా

"ఏమిటా పాడుపనులు. ఎవరైనా చూస్తే"అని అంటె చిరునవ్వుతోనే ఇంకా చనువు తీసుకోవటం. ఇటువంటి చర్యలతో, ఏళ్లు ఆనాటి కానాడు ఎక్కువ అవుతున్నా

ఉత్తమ నాయకుడు

బుద్ధులుమాత్రం అల్లాగే నిలిచి ఒక్కొక్కప్పుడు పెచ్చుమీరి మరీ ప్రేలేగి పోతూండేవి. యౌవనంలో అడుగుపెట్టిన అయిదారు వసంతాలకే, యీ చిన్నవాడు చవికొన్న ఆనందం ఎంతో చెప్పాలంటే చిత్రగుప్తుడికో, విచిత్రగుప్తుడికో లెక్క.

"కాలం అంతా ఒక్కరీతిగా నడవదు. అన్ని రోజులు మనవి కాదు" అని యీ పసికాయకు తెలియపరిచే రోజు ఒకటి యీ జీవి జన్మలో సాక్షాత్కరించింది.

"ఏ రూపంలో?"

"సుందాం" అనే సుందరి రూపంలో. బహుశః అది చరిత్రలో నిలిచిపోగల వ్యక్తి అవుతుందని దానితల్లి దండ్రులు కలగన్నారు కాబోలు, తాటిచెట్లలాగా, నల్లగా మనుష్యులుండే, కులంలో పుట్టిన ఈచిన్నదానికి "సుందరి" అని పేరు పెట్టారు. ఆ పేరు వాళ్ళకే ఎబ్బెట్టుగా తోచి, ఆ పేరుతో పిలవలేక, చివ్వరికి, "సుందాం" అని పిలిచే వాళ్ళు. అది పెరిగి పెద్దదై, దేవతలకు, రాక్షసులకి అమృతం పంచి పెట్టడానికివచ్చిన మోహినీరూపంతో, యౌవనంలో అడుగుపెట్టింది; ఆనాడే, ఆవాడకల్లా ఎన్నికైన చిన్నవాళ్ల గుండెల్లో తీరని వ్యధ కలిగించింది. చిత్రిణిజాతిస్త్రీలాగా కనపడే యీ చిన్నదాని మదిలో సీతా, సావిత్రులకంటె శీలం వుందని, ఆ మారయ్య రోగులకేం తెలుసు? తెలిసినదల్లా, "సుందరి"

ఉపాధ్యాయుడు - ఒరేయ్ రామూ, నకులుడు గుర్రం మీద వానలో పోతూ ఒక్కచినుకు అయినా మీద పడకుండా ఏలా తప్పించుకొనే వాడురా?

రాము - అది అతని నేర్పు సార్.

ఉపా — నీ ముఖం! నువ్వు చెప్పరా, గోపీ.

గోపి — బహుశా రెయిన్ కోటు వేసుకుని ఉంటాడండి.

—కె. చలపతిరావు (హైదరాబాదు)

నిజంగా సుందరి అని, ఆ చిన్నదాని సుందర వదనంలో తొణికిసలాడె చిరునవ్వులు యీ చిన్నవాళ్ళకోసం కాదని.

అదృష్టంలో అందరికన్నా పది ఆకులు ఎక్కువ చదివిన యీ లక్ష్మీప్రసాదు యింటికి, "సుందాం" అనే సుందరి ఒకనాడు "అమ్మగారు" అని పిలుస్తూ అడుగు పెట్టేసరికి

"ఎవరే అది?" అంటూ అమ్మ బయటకు వచ్చింది.

"నేనమ్మా లక్ష్మాయి కూతురిని."

"మీ అమ్మ రాలేదేం?"

"ఒంట్లో బద్ధకంగా ఉందిట. నన్ను వెళ్ళమంది."

"ఏం మళ్లీ నీళ్లు పోసుకుందా?"

"రోజూ పోసుకుంటూందిగా!"

"నీ బొందలే. పోయి అంట్లుతోము" అంటూ ఆవిడ లోపలికి వెళ్ళింది.

ఆ చిన్నది కూడా, అలవోకగా, వక్కసారి చిరునవ్వగా, వడలు విరుచుకుని, బావి దగ్గరకు వెళ్లి అంట్లు తోమడం మొదలు పెట్టింది. నేను కూడా, ఏదో, పనివున్నవాడిలాగా, అమ్మకంట పడకుండా, దొడ్లోకి వెళ్లి జామిచెట్టుని ఆనుకుని నిలబడ్డాను. నల్లని రూపైతేనేం, ఆ చిన్నదాని వంపుల సొంపులు చూస్తూవుండి, ఎక్కడో, అంతఃపురాలలో వుండవలసిన యీ అప్సరసను, అంట్లు తోమమని నిర్ణయించిన, బ్రహ్మయ్యను తలుచుకుని, కసిదీరా ఒకటికి పదిసార్లు మనస్సున శాపాలు కురిపిస్తూ వుంటె, ఆలోచన ఒకటి ఫెళ్లున చెంపపెట్టులాగా వచ్చి, బ్రహ్మయ్యకు చేతులెత్తి మొక్కేటట్టు చేసింది.

"అంతఃపురంలో వుంటె, యీ కన్నె మన కంట పడేదెల్లా, మన మక్కువని, మన్నించడ మెల్లా? అందుకనేరా వెర్రినాయన, యీ చిన్నది, యీ అవతారంలో రూపు నిలిపింది. మన యింట కాలుబెట్టింది.

ఇల్లా ఎన్ని ఘడియలు, విఘడియలు గడిచాయో తెలియదు. యింట్లోంచి అమ్మ, "అబ్బాయి!" అని కేక పెట్టగానే నేను ఉలిక్కిపడి ఉన్న ఉనికి, స్థితి లిప్తకాలం మరిచి, "ఒస్తున్నా" అని అంకె పెట్టాను. వెంటనే నాలిక కరుచుకుని, కుక్కిన పేనులాగా నిలబడ్డాను.

అంట్లు తోమే అంగన, యీ రంకెకు అడిలి వెనుతిరిగి చూసేసరికి జామిచెట్టు చాటున కనపడ్డది, నేను.

"అమ్మో! మీరా? భయంవేసింది" అని అంది.

మాట కలిపే అవకాశం అదే.

"నేను భయంవేసేటట్టు ఉన్నానా?"

"లేరు లెగండి. అర్ధాట్టుగా చూసేసరికి భయం వేసింది."

"మరి ఎట్లాఉన్నాను?"

"నాకు తెలియదు."

చిన్నదాని దృష్టి పనిమీదకు మళ్ళింది. నా చూపుమాత్రం వెనుతిరగలేదు మనస్సు మరలలేదు. చొరవగా ఒక్క అడుగు ముందుకువేసి కన్నార్పక, ఆ కన్నెను చూడటం మొదలుపెట్టాను.

"నా కేసి ఎందు కట్లా చూస్తారు?"

"నీ అందం చూసి మురిసి."

"ఏంటి?"

"నువ్వు చాలా బాగుంటావు."

చిన్నదాని ముఖంలో చిరునవ్వు వచ్చింది. వెంటనే కోపం కూడా వచ్చింది.

"అట్లాంటి మాటలంటె అమ్మగారితో చెబుతా."

"ఏమని?"

"చినబాబు, కొంటెమాట లంటున్నాడని."

"చెప్పు."

"అమ్మగార్లు" అంటూ ఆ చిన్నది కేక పెట్టేసరికి, నేను బాణంలాగా దూసుకు వచ్చి, సావిట్లో పడ్డాను. తోమిన గిన్నెలు వసారాలో పెట్టి

"సందకాడ అమ్మను పంపుతా" అని, ఆ చిన్నది అక్కడనుంచి వెళ్ళిపోయేసరికి, ఒక్కసారి "అమ్మయ్య!" అని అనుకున్నాను.

పైకి ఎంత బింకంగావున్నా, అది అమ్మతో ఎక్కడ చెప్పిపోతుందోనని, మనస్సు గిలగిల లాడుతూనేవుంది. చెప్పలేదు కాబట్టి బ్రతికిపోయాం. చెబితేనా?

అమ్మ, తలవాచేటట్లు చివాట్లుపెట్టి తలంటిస్నానం చేయించేది. సరే యిహ యీ వార్త వంటయింటి గుమ్మందాటి ముందు సావిట్లోకి వచ్చిందంటె అమ్మ బాబోయి!! నాన్న మళ్ళీ సచేలస్నానం చేయించి ప్రాయశ్చిత్తంగా లక్షగాయత్రి చేయించేవాడు. ఇది ఒక్కనాటితో అయితే ఫర్వాలేదు, తలపుకు వచ్చినప్పుడల్లా యీ తంతు అంతా మొదటినుంచి, మళ్లీ జరగవలసిందే. తరువాత మనం కూ మేశా పంక్తి బాహ్యులమే.

అయితేనేం, యిటువంటి విషయాలలో నాకు ఒక గట్టి నమ్మకంవుంది ఈ వయసుకత్తెలు, మనల్ని ఎంత బెదిరించినా పెద్దవాళ్లతో మాత్రం సర్వసాధారణంగాఫిర్యాదు చెయ్యరు. ఒకవేళ చేద్దామనుకున్నా నేరారోపణ ఏ విషయంలో, ఏ మాటలతో చెయ్యాలో తెలియక లోపల్లోపల సణుక్కొని ఊరుకుంటారు.

చిన్నది యింటికి వెళ్ళిపోయింది. అమ్మ వంటప్రయత్నంలో ఉంది. మనం బుద్ధిమంతులంలాగా, సావిట్లో కూర్చుని వావిళ్ళవారి దేదో ఉద్గ్రంథం చదువుతున్నాం. పనిమీద ఇంతవరకూ ఊళ్ళోకి వెళ్లిన నాన్న యింటికి వచ్చారు. ఎండపడి వచ్చారేమో, మొదట్లో నేను ఆయన దృష్టికి ఆనలేదు. తరువాత నేను కంటపడగానే,

"ఏం చేస్తున్నావు?" అని అడిగాడు.

"చదువుకుంటున్నాను" అని అన్నాను, ఆయన నమ్మకంలేని కంఠంతో, "ఏం చదువుతున్నావు" అని ప్రశ్నించాడు.

"దేవీ భాగవతం" అని నిర్భయంగా జవాబు చెప్పాను.

ఈమాట వినడమేమిటి ఆయన ఒక్క క్షణం కూడా అక్కడ నిలబడలేదు. అంత వయస్సులోను మెరుపులాగా యింట్లోకి దూసుకుని, సరాసరి వెళ్లి, ఆ ఏడుకొండల వాడి ఎగుట నిలబడి, వినబడీ వినబడనట్లు, ఆ చల్లనయ్యను, ఒక్కటే పొగుడుతున్నాడు.

"ఎందుకో?" అని అనుకున్నాను. ఆయన ఏదైనా ఘనకార్యం నెరవేర్చుకు వచ్చాడేమో అందుకని అంజలి ఘటియించి యీ తన్మయముద్ర పొంగుతున్నాడో, లేక ఆ తిరుమలయ్య కోరిన రూపంలో యీయనకు సాక్షాత్కరించాడేమోనని అపోహపడ్డాను.

వారం గడిచిన తరువాత, అసలు విషయం అమ్మ చెప్పింది. ఈ రాలుగాయి, పెడత్రోవ వదిలి మామూలు రస్తామీదకు వచ్చినట్టు కనపడ్డాడట. ఈ నమ్రత, వినయ విధేయత, విద్యయందు ఆసక్తి యివన్నీ ఆయనకు పరవశం కలిగించాయట. అందుకనే కోటిమెట్లవాడికి వెయ్యికోట్ల నమస్కారాలు, అని.

అసలు విషయం ఆ అమాయక బ్రాహ్మడికేం తెలుసు, ఇది బ్లేడ్‌ప్రెషర్ తగ్గటం కోసం మనం పుచ్చుకున్న మందని?

వారం గడిచినా చిన్నది ఆచాయలకే రాలేదు. చిన్నదాని తల్లిమాత్రం, ఒక్క క్షణమయినా ఆలస్యం కాకుండా, ఉదయం సాయంత్రం, తప్పక హాజరవుతోంది. అది పనిలోకి రాగానే, అమ్మ మళ్ళీ అడిగింది:

"ఏమే మళ్లీ ఏమున్నా విశేషమా" అని.

అది అంత వయస్సులోను సిగ్గునభినయిస్తూ మళ్ళీపదహారు వసంతాల వయస్సుకు వెళ్ళి.

"ఇంకా యిప్పుడూ, యింకా విశేషమేమిటి అమ్మగారు" అని అంది.

"ఏం అప్పుడే ముసలిదాని వయ్యావా.? ఇంకా కనిపెంచే వయస్సేగా!"

"పిల్లదానికి పెళ్లీడువచ్చింది. ఈపిల్లలు చాలెండి"

"అక్షేమికే అల్లా అంటావు. అల్లా అనకూడదు. పుణ్యంకొద్ది పురుషుడు, దానంకొద్ది బిడ్డలు, అన్నారు."

"నిజమే లెండి. అయినా మనచేతుల్లో ఏముంది"అని అంటూ అది పెరట్లోకివెళ్ళింది. అమ్మ వంటింట్లోకి వెళ్ళబోతూ నన్ను చూచి.

"ఎందుకూరా యిక్కడ నిలబడ్డావు?"అని

RATNAM'S N-OIL
అంగనరములు బలహీనత చెంది, చిన్నదినచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 అం వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 అం.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
మలక పేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ దగ్గర, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

శ్రీవత్స వారి
స్కిన్‌డెక్స్
గజ్జి, తామర, పుండ్లు, మొదలగు చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్ (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు-30

నారసింహ లేహ్యాం

బంగారుతో చేరినది. మేహము, సెక్కారోక, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 20లు పట్టీ రు. 3-8-0. పోస్టేజి రు. 1-1-0
పి. సి. ఎ అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం,
పెరిదేవి (PO) నెల్లూరుజిల్లా.

డాక్టరుగా వుండండి!
ఇంటివద్దనున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజినుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌నకు వ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE.
(A.M.W) Jullundur City.

సినిమానటులు
మీ గుసగి కొంగులు గా చెరి, నెలకు మంచి ఆదాయం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.
BOMBAY FILM SERVICE
(A.M.W.)PHAGWARA(N.R)

అడిగింది. సమాధానం ఏం చెప్పాలో తోచక "మంచినీళ్ళు" అని అన్నాను. "లోపలికి పోయి త్రాగు" అని అంది.

నేను వెళ్ళబోతూంటే, "నేనే పట్టుకు వస్తానులే. నువ్వు మడిబిందెలు ముట్టుకుంటావు" అని అంది.

నేను మంచినీళ్ళు త్రాగి, సరాసరి రచ్చబండ దగ్గరకెళ్ళి కూలబడ్డాను.

చింతయ్యగారి చిన్నకోడలు నీలాటి రేవుకు వెళ్ళే" తోవ సమయం కూడా అదే. నేను వెళ్ళి కూర్చున్నానో లేదో భామామణుల సమూహం, యమునాతీరానికి, బయలుదేరిన, గోపవధువుల పగిది, గోధూళి సమయంలో యిటే వస్తోంది. అంతవరకు ఉషారుగా కబుర్లు చెప్పుకుంటున్న చిన్నారులందరు, నన్ను చూడగానే కొందరు సిగ్గుతో మూగవోతే, మరికొందరు కాపలవంటి కోర చూపులతో, నన్ను పలుకరిస్తే, నాతో ఏకాంతంగా వున్నప్పుడు, ప్రేమతో ఉక్కిరిబిక్కిరిచేసే, పెద్దయ్యగారి పద్మ, నన్ను చూడగానే మూతిముడిచి, పెదవి విరచి, భ్రూకుటి జోడించి, మూడుసార్లు మెటికలు విరిచి వడివడిగా అంగలువేస్తూ ముందుకు వెళ్ళింది. ఆ సంకేతానికి అర్థం.

"మూడురోజులయి కనిపించటంలేదేమని."

నేను కూడా, కనుసన్నలతోనే, ఎన్నో

దక్షిణ నాయకుడు

సంగతులు చెబుదామని, అనుకున్నాను. ఒక మూల సంజచీకట్లు మరొకవంక సావాసకత్తెల, సమూహం, వీటన్నిటిని తప్పించి చెఱుకువిల్లుచిన్నయ్య నన్ను కవ్విస్తున్నాడని, ఆ చామంతిరేకుల వన్నె చిన్నదానితో ఎల్లా చెప్పడం? అప్పటికి నాకు వీలైన పద్ధతిలో.

"శివదీక్షా పరురాలనురా" అని చక్రరాగం రవ్వంత బిగ్గరగానే విసిరాను. అంటే శివాలయంలో కలుసుకోమని, ఆ చిన్నదానికి మాత్రం తెలుసు. ఒక చిరునవ్వు యిటు విసిరి ముసిముసి నవ్వులతో విసవిసా నడిచి వెళ్ళిపోయింది.

అందరికి, చిట్టచివర వస్తున్న చింతయ్యగారి చిన్నకోడలు, మోయలేని భారం మోస్తున్న దానిలాగా, నెమ్మదిగా వస్తూ పాటవచ్చిన దిక్కున దృష్టిసారించి, నన్ను చూడగానే, నేను చిరునవ్వు నవ్వాను. ఆజవరాలు ఒక్కక్షణం ఆగి, కాలిమట్టె సరిచేసుకునే సాకుగా వంగి, నేనున్న దిక్కుకు చూసి, నావంక చిలిపిగా నవ్వి లేచి చెంగున ముందుకు సాగిపోయింది. నేను ఆపడుచు వెళ్ళినవైపే చూస్తూ, విరహంతో ఒక్క వేడి నిట్టూర్పుతో ముందుకు సాగగానే, కాలి క్రింద ఏదో మెత్తగా తగిలితే ఉలిక్కిపడి, క్రింద పడ్డవస్తువు తీసేసరికి సెంటువాసనలని మరిపించే సన్నజాజిదండ...సన్నజాజి దండ !!!

నన్ను వలచి వలపించిన, ఆ చిన్నది, అలనాడు, తను, నాదైన, ఆనాడు సన్నజాజినే, నాకు నజరానా యిచ్చింది. ఆ చిన్నదాని చిహ్నమే మనయింటి ఈ సన్నజాజి తీగ.

"ఇంట ఉన్న ప్రతిపుష్పం ఒక పూబంతికి చిహ్నమా మామయ్యా."

"అంతే ననుకో."

"మామా నువ్వు దక్షిణనాయకుడివా?"

"అంతమాట వద్దురా అల్లుడా. ఆ పేరు, ఆ పరువం ఆ రాధామాధవుడికే, ఆ సత్యభామాప్రియుడికే చెల్లింది."

"నువ్వు మాత్రం ఏం తక్కువ వాడివా?"

"అష్ట నాయికల విషయంలో, ఆయనతో మనం రవ్వంత పోటీపడ్డా, పదహారువేల గోపవధువులవిషయంలో మాత్రం ఆయనకు ఆయనే సాటి.

పనితనం గణింపబడుతుంది...



మోటారుకారులో తిరిగే భాగాలు అతిసూక్ష్మమైన ఖచ్చితముతోపాటు బాగా సంస్కరింపబడాలి. దీనికోసము ఆటోమొబాయిల్ పరిశ్రమ ముఖ్యముగా సునిశ్చితమైన సానరాళ్లమీద ఆధారపడి ఉంది.

కార్బొరండమ్ యూనివర్సల్ వారు రకరకాల సానరాళ్లు, ఇతర సానబట్టే పరికరాలు తయారుచేస్తారు. ఇవి మంచి వస్తువులను చౌకగా త్వరగా తయారుచేయుటకు పెద్ద పెద్ద సంస్థలకు ఉపయోగపడుతున్నాయి. విశిష్ఠతలోగాని, నిర్వహణలోగాని కార్బొరండమ్ యూనివర్సల్ వారి బాండెడ్ అబ్రేజివ్‌లను మించినవి లేవు.

నేడు 36 అంగుళాలవరకు వ్యాసంగల పెద్ద పెద్ద సానరాళ్లను తయారు చేసి సరఫరా చేయకలుగుచున్నాము. ఈ విధంగా మా ఖాతాదారులకు అన్ని శ్రేణులలోను విట్రిఫైడ్ & రెసినాయిడ్ సానరాళ్లను అందజేస్తున్నాము.

బాండెడ్ అబ్రేజివ్‌లు, సాన చక్రాలు, సెగ్మెంటులు, అరగదీయు ఇటుకలు, పుల్లలు, సానరాళ్లు, వాల్వ్ గ్రైండింగ్ కాంపౌండు వగైరా.

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు: 52/53, జహంగీర్ స్ట్రీటు, మద్రాసు 1. టెలిఫోను: 2941 (4 లైనులు) కార్ఖానా: తిరువత్తియూర్.

డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు విలియం జాక్స్ & కంపెనీ లిమిటెడ్. మద్రాసు-1. హైదరాబాద్ ఆఫీసు: నెం. 2, స్టేషన్ రోడ్. మెసర్స్ హెచ్. ఎస్ కాక్స్ & కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్, నెం. 24, రాంపార్ట్ రో, బొంబాయి. ప్రత్యేకమైన వాటికిమాత్రము. Z 563

"ఆ అష్టనాయికలు ఏమైపోయారు. ఎప్పుడైనా కనిపిస్తున్నారా?"

"కనిపించకేం? అంతా ఈ వాడ మనుష్యులేగా? కూతురు పెళ్ళికనో, మనుమలు అన్నప్రాశనకనో పిలుస్తారు. కొందరు ఆరిందాలై మరీ పెద్ద ముత్తయిదువులై భాష్యం, భగవద్గీత మాట్లాడితే, కొందరు కొంటెకోణంగులు మాత్రం ఒక్క క్షణం పదహారు సంవత్సరాల పడుచులై చిరునవ్వుతో, చిలిపి నవ్వుతో, ఇంకా మాయని మధుర స్మృతులని స్మరించి వెలిసిన చంపలని ఒక్కసారి సరిదిద్దుకుంటారు."

"అంతేనా?"

"భగవద్గీత పారాయణ చేసే వయస్సులో అంతకంటే ఇంకేం ఉంటుంది?"

"కథ దోవ వదిలి డొంకనపడ్డదయ్యా".

"మళ్ళిస్తున్నానుగా"

ఆర్పిన చుట్ట యింకొకసారి వెలిగించుకుని...

"ఇంతకూ మనం ఎక్కడ ఉన్నాం?"

"రవ్వబండ మీద, చింతయ్యగారి, చిన్న కోడలిని తలుచుకుంటూ, సన్నజాజి ఘుమఘుములు తలపుకు తెచ్చుకుంటూ..."

"మనసైన మగువ లందరూ నీలాటి రేవు నుంచి యింటికి వెడుతూ యింకొకసారి దర్శనం యిచ్చారు. కాని మనస్సుకు ఏదో వెలితిగానే ఉంది."

"ఏం? చక్కని చిన్నది చెంతలేదనా?"

"మాటలు నేర్చావే!"

"మేనల్లుడనేగా"

"అన్నింటా అయితే మాబాగే!!... చిక్కని మనస్సుతో, వేడి నిట్టూర్పులతో యింటికివచ్చాను. మనస్సు మనస్సులో లేదు. వెచ్చని వెన్నెలలో మేను వాల్చాను. కన్ను తెరిచినా, మూసినా కలత నిద్రకే. రవ్వంత కునుకు పట్టగానే, ఒక తియ్యని కల. కలలో కిన్నెకతో, వెచ్చ వెచ్చనివూసులాడుకుంటూ, సంధ్యాసమయంలో యమునా తటిలో నేను, సుందరి, వెచ్చ వెచ్చని వూసులాడుకుంటూ విహరించినట్టు, నే కలగని, సుషుప్తినుంచి జాగృతికి కన్ను విప్పేసరికి, గుహపత్నీప్రియుడు, శశాంకుడు, మామిడిచెట్టుచాటున నక్కితే, ముసలయ్యగారికోడి కొక్కొరో భాషలో,

"తెల్లవారవచ్చె తెలియక నా స్వామి మళ్ళి పగుండెదవు లేరా" అని సుప్రభాతం చెబుతోంది.

మనం పొనుపుదిగేసరికి, ఎదురుగా పెద్ద ముత్తైదువు మాఅమ్మ కనబడ్డది. రూపాయంత బొట్టుతో పార్వతీదేవిలాగ ఆవిడ కనబడగానే, భక్తికలిగి, నమస్కారం చేశాను. ఆవిడ ఒక్కక్షణం రిచ్చవడి, నిర్విరపోయి, యీపసికందుకు ఏ గాలో ధూళో సోకిందనుకుని, బహుశః మంత్రపు విభూతికోసం కాబోలు, యింట్లోకి వెళ్లిపోయింది.

విభూతి నాకు రాస్తే ఏం లాభం? వశీకరణమంత్రంతో ఒక చిటికెడు, ఆ చిన్నదానిమీద చిలకరిస్తే!!

సాయంకాలం పని చేసేది బొగడపువ్వులు ఏరుతోంది "బొగడపువ్వులు, నీకుయిష్టమా?" అని అడిగాను.

"నాకెందుకు? మా పెద్దదానికి. దానికి పువ్వులంటే ప్రాణం"

"అదేవచ్చి ఏరుకుని వెళ్ళవచ్చుగా?"

"అది యిక్కడికి ఎల్లా వస్తుంది!" అనే సరికి, మనస్సు చివుక్కుమంది.

"నిన్నటి ఉదంతం ఏమన్నా చెప్పిందా?" అని రవ్వంత సందేహం కలిగింది. అయినా ధైర్యంగానే "ఏం?" అని అడిగాను.

"ఇక్కడికి వస్తే ఎల్లా? శివాలయంలో పువ్వులో?"

"రోజూ వెడుతుందా""

ప్రొద్దుగూకులు అక్కడే ఉంటుంది.

సరాసరి శివాలయంకువెళ్లాను. శివాలయం, దాపున ఒక పెద్దతోట ఉంది. అందులో బ్రహ్మాండమైన బొగడచెట్టు, చెట్టు దగ్గరలో ఒక మండపం. సంజె చీకట్లలో ఎవ్వరో చిన్నది వడినింపిన పువ్వులన్నీ లెక్క చూసుకుంటూంది. నా సవ్వడి వినగానే, లేచి, చనువుగా ముందుకు అడుగువేసి, నా కౌగిలిలో కరిగిపోయింది.

నేను ఉలిక్కిపడి "నువ్వా" అని అన్నాను. చిన్నది ప్రశ్న వేసేలోపలే,

"నువ్వేనా" అని దగ్గరకు తీసుకున్నాను.

"ఎవరని అనుకున్నారు?" అని గోముగా ప్రశ్న వచ్చింది.

"నువ్వనే అనుకున్నాను"

"అన్నీ అబద్ధాలు"

"నీతోనా?".

నాకై నడిచివచ్చిన ఈ అభిసారిక ఎవరో కాదు. పెద్దయ్యగారి పద్మ.

మరునాడు, ఆ మరునాడు యిదే తంతు. చింతయ్యగారి చిన్నకోడలు, శివారాధనకు వచ్చి విష్ణుప్రీతిని పొంది వెళ్ళింది. మూడో నాడు నాలుగు గంటలకే గుడికి వెళ్లాను. ఎవ్వరూ లేరు. ఏం చెయ్యాలో తోచలేదు. బొగడపువ్వులు ఏరి దండ గుచ్చటం మొదలు పెట్టాను. ఇప్పుడు తలుచుకుంటే నవ్వు వస్తుంది. పురుషుడేమిటి, పూలమాల కట్టడమేమిటి? అని. ఇవన్నీ ఆ కామయ్య చేయించే పనులు. దండ సగం పూర్తి కాకుండానే, ఎవ్వరిదో అడుగు సవ్వడి విని అటు చూసే సరికి...ఎన్నో రోజులుగా ఎప్పుడా ఎప్పుడా అని ఎదురుచూస్తున్న వన్నెల విసనకర్ర ఇటే వస్తోంది. నేను మండపం వెనక్కు దాగాను. సరాసరి చెట్టు దగ్గరకు వెళ్ళి చూసి ఏమి అర్థం కానట్టు నిలబడ్డది. చెట్టుక్రింద రాలిన పువ్వులు లేవు. దేవుడికి నమస్కారం

ఒకడు—టీ కప్పుకు హాండిల్ ఎటువైపు ఉంటుందిరా?

వేరొకడు—ఏడ్చినట్టే ఉంది నీ ప్రశ్న. కప్పుకు ఎడమ, కుడి అంటూ ఉంటుందా ఏమి?

ఒకడు — అందుకేరా అడిగింది. అది బయటివైపు ఉంటుంది.

—ఎ. రామయ్య (సికిందరాబాదు)

చేసి అక్కడినుంచే వెనక్కి తిరిగింది. నేను ముందుకు వచ్చి

"సుందాం" అని పిలిచాను. ఉలిక్కిపడి వెనక్కి తిరిగింది.

రాక్షసుడిలాగా కనబడ్డది నేను, గాలి తగిలిన తీగెలాగా నిలువెల్లా వణికిపోయింది తను. కాని చేతిలో దండ చూడగానే, ఆశతో, సంకోచంతో, ఒక్కసారి నావంక చూసింది; దండ ముందుకు సాచి

"ఇంద" అని అన్నాను.

"వద్దు"

"పరవాలేదు తీసికో"

"వద్దు" అంటూ అక్కడినుంచి చకచకా వెళ్ళిపోయింది.

"సుందాం" అని పిలిచాను. సుందరిపలుకలేదు. వెనుదిరిగి చూడలేదు.

అడుగు కోపంగా యింటివేపు మళ్ళింది. చేతిలో పూదండ సాగే పాదాల్ని ఆపివేసింది.

గుడిలోకి వెళ్ళి యీ దండ పార్వతీపతి పాదాల చెంత వుంచుదామని అనుకున్నాను. మనుష్యులకు నిర్దేశించినవి భగవంతుడికి యివ్వవచ్చునో లేదో? అయినా పాములు పన్నగాలు ధరించే ఆ విభూతిరాయుడికి మగువలకి మనసయ్యే యీ పూదండ దేనికి. మనకేం మనసైనవారికే యిద్దాం. కాని ఎంత అవమానం. ఇంతవరకూ నేను కోరిన ఏ పడతి నన్ను కాదని సాగిపోలేదే?? నీవూ నాయకుడివాఅని ఈసడించి ఏ గంగాకమలాయతాక్షీ, నన్ను కాదని, వేరొకపారుని చెట్టబట్టలేదే. ఈదాసీకన్నెకా యింత పొగరు. దీని గర్వం అణచవలసిందే. ఈ పూదండ, నేను తలలో తురుమవలసిందే. ఈ సుందరి నాది కావలసిందే.

ఇంటికి చేరేసరికి నాన్న సంధ్యావందనం ముగించుకుని ఏదో చదువుకుంటున్నారు. నన్ను చూడగానే,

"ఎక్కడినుంచి?" అని అడిగారు.

"ఆలయానికి వెళ్ళివస్తున్నాను" ఈ మాట వినగానే ఆయన ముఖం చూసి తీరవలసిందే. ఏనుగెక్కినంత సంబరం కనిపిస్తోంది. మందహాసంతో.

"మడికట్టుకొని భోజనంచేద్దాం" అని అన్నారు.

మరునాడు కొదుకదా నాలుగురోజుల దాకా సుందరి రాలేదు. రోజూ బాగా ప్రొద్దుపోయేదాకా కనిపెట్టుకొనివుండటం నిరాశతో యింటికివెళ్ళడం. అయిదవరోజున తలంటి పోసుకుని, గాలితో దోబూచులాడే ముంగురులను సరిదిద్దుకుంటూ సరాసరి బొగడ చెట్టుదగ్గరకు వచ్చింది. చుట్టూతా కలియ జూచింది. ఎవ్వరు కనబడలేదు. నేను రాలే దనుకుని ధైర్యంగా పువ్వులు ఏరటం మొదలు పెట్టింది. పువ్వులు ఏరటం ఆట్టేసేపు పట్ట లేదు. ఎందుకంటె సగంపైగా పువ్వులన్నీ నేనే ఏరి దండ తయారుచేసినయ్యి. ఏదో పాట తనలో తాను అనుకున్నట్టు కూనిరాగం తీస్తోంది. అక్కడినుంచె శివయ్యకు నమ స్కారంచేసి యింటికి మళ్ళింది. ముందుకు అడుగు సాగలేదు. ఎత్తినతల వంచినది. ఎందు కని? ఎదురుగా కనపడ్డది నేను. ఒక్క క్షణం ఆగి త్రోవ తప్పుకొని వెళ్ళబోయింది. అక్కడ త్రోవ ఉన్నది ఒక్కరికే. ఆ బాటలో నేనుఅడ్డంగా నిలబడి వుంటినయ్యె, నన్ను కాదని ముందుకు పోలేదు, వెనుతిరిగి గుడిలో అడుగుపెట్టలేదు. ఒక్క అడుగు వెనక్కి వేసింది.

"సుందరి" అని పిలిచాను.

తల ఎత్తి నా వంక చూసి, తలవంచుకుని నేలమీద బ్రొటన వేలితో రాయటం మొదలు పెట్టింది.

"ఇంటికి వెడుతున్నావా!"

అవునన్నట్టు తలవూపింది.

"నీతో ఒక్కమాట చెప్పనా?"

సుందరి ఏం మాట్లాడలేదు.

"నువ్వు ఎంతో అందమయినదానివి."

....

"నువ్వంటె నాకు చాలా యిష్టం."

ఈసారి చిన్నది కన్నెత్తిచూసింది.

"త్రోవ వదులు చినబాబు" అని అంది.

"అంత తేలికగా వదులుతానా?" అని అన్నాను.

చిన్నదాని కంట నీరు తిరిగింది.

"నీకు దండం పెడతాను"

"నాకు దండం అక్కర్లేదు. నేను చెప్పిన పని చెయ్యి; త్రోవ వదులుతాను"

"అమ్మో! నే నట్టాంటిదాన్ని కాదు"

"కాదు కనుక నే యీ మోజు."

....

"సుందరి"

....

"నన్ను చూసి ఎందుకు భయపడతావు? నేనేం రాక్షసుడిని కానే? నిన్నేం తప్పు పని చెయ్యమని అనటం లేదు. ఇదుగో దండ, నీకోసమే కట్టాను తీసుకో."

"అక్కర్లేదు"

రోజూ నువ్వు వస్తావని ఎదురుచూసాను. ఈ నాలుగు రోజులనుంచి నువ్వు రాలేదు.



"ఈవేళ లైటు ఇంకా వెలగలేదు—పోయి రిపోర్టుచేయండి."

చిత్రకారుడు: అచ్చి రఘురామరెడ్డి (మద్రాసు)

దక్షిణ నాయకుడు

నా మనస్సెంత బాధపడ్డదో ఎలాచెప్పను... నువ్వురాలేదేం... నామీదకోపంవచ్చిందా?"

"నన్ను వెళ్ళనీ చినబాబు"

"దండ తీసుకో వెళ్ళి పోదువుగాని"

"నాకు అక్కర్లేదు"

"దీన్ని ఏం చెయ్యను?"

"దేముడి మెళ్ళో వెయ్యండి"

"దేముడి మెళ్ళోనా!" అంటూ ప్రక్కకు తిరిగాను.

సుందరి నన్ను దాటి వెళ్ళిపోతోంది. నేనిలా ఊరుకొంటే లాభం లేదనుకొని, ఇంతవరకు దాచిన అస్త్రాన్ని ప్రయోగిం చాను. ఆ చిన్నదాన్ని నాలుగు అడుగులు వేయనిచ్చి

"సుందరి నువ్వు వెడితే నామీద ఒట్టు" అని అన్నాను.

సాగిన పాదం ఆగింది. నేను రెండడుగులు ముందుకు వేసి

"దండ తీసుకో" అని దండ ఆపిల్లవైపు చాచాను.

"వద్దు" అని అక్కడినుంచే తల ఊపింది.

ఇంకొక వ్యక్తినైతే బలవంతంగా పొదివి పట్టుకుని తలలో పూదండ అమర్చేవాడిని. బహుశా సుందరికూడ నేనటువంటిపని ఏదో చేస్తానని అనుకుంటూందికాబోలు, భయంగా నావంక చూసింది. ఆ మనిషిని చూడగానే చిలిపితనం మాని పెద్దమనిషితరహాగా ఉందా మనిపించింది.

"నీకోసం ఎంతో ప్రేమతో యీ దండ కట్టాను. ఎంత చెప్పినా నువ్వు వినటం లేదు. నా మాట మన్నించడం లేదు. ఇంత చిన్న కోరిక తీరకపోయిన తరువాత నేను బ్రతికి ఏం లాభం. నీ ఎదుటనే, యీ నదిలో పడి చస్తాను. సుఖంగా ఉండు" అని అంటూ, వడివడిగా అంగలు వేసుకొంటూ నది ఒడ్డుకు నడిచాను.

"హరోం! హర! హర!" అని ఒక్క పొలికేక పెట్టి నీటిలోకి దూకపోయాను.

"అంత దారుణమా మామయ్యా"

"నేను గజ ఈతగాడినిలేరా..." ఒక్క ఉరుకున సుందరి వచ్చి, నా చెయ్యి పట్టు కుంది.

"ఎందుకు చిన్నబాబు, నన్ను ఇల్లా చంపు తావు"

"నన్ను వదులు"

"వదలను. మీరీపని మానేసి ఇంటికి వెళ్ళి పోండి. మీరు గొప్పవాళ్లు. మేము పేద

(61-వ పేజీ చూడండి)

దక్షిణ నాయకుడు

(31-వ పేజీ తరువాయి)

వాళ్ళం. నాతో ఏమిటి మీకు?"

"నువ్వు నామాట వినకపోతే, నా ప్రేమ కాదన్నప్పుడు, నేను గొప్పవాడినైతే మటుకు ఏం లాభం? నన్ను చావని. యీ జన్మలో కాకపోతే వచ్చేజన్మలోనైనా, నీ ప్రియుడుగా పుడతాను: శంభో మహాదేవ" అంటూ రంకెపెట్టి నీటివైపుకు వాలపోయాను.

ఈసారి చిన్నది, నన్ను గట్టిగాకౌగలించుకుని, "వద్దు చినబాబు. దండ యియ్యి" అని అంది.

ఈ జీవి తరించాడు.

"ఎందుకు చినబాబు నన్ను యింకా బాధ పెడతావు. నాకుమాత్రం మీమీద మనసు లేదా? పెళ్ళి కాకుండా యిట్లాంటి పనులు చేస్తే బొందతోనే ఘోర నరకానికి పోతారని అమ్మ చెప్పింది. ఇంటికి వెళ్ళిపోండి. నా ఊసు మరిచిపోండి."

"అన్నీ అబద్ధాలు"

"కాదు. అమ్మ సత్తెమయిన మనిషి" అంటూ నన్ను వదిలి బయలుదేరపోయింది.

"ఇదుగో దండ"

"ఇయ్యండి" అని చెయ్యి చాపింది.

"ఉహూఁ నేనే తల్లో పెడతాను.

"అమ్మో!" అని అంది.

"ఏం ఫరవాలేదులే" మాట్లాడకుండా, ఒక్క క్షణం రెప్ప వాల్చకుండా నావంక చూసింది. ముగువల కన్న ఎక్కువ శ్రద్ధతో మనం చేసుకున్న ముస్తాబు వూరికే పోలేదు. మెల్లగా నా దగ్గరకువచ్చి నిలబడి, వెనక్కి తిరిగింది. పువ్వులు చిన్నదాని సిగలో అమరినాయి. ఇంతవరకు ఎక్కుపెట్టి ఉంచిన విల్లు ఒక్కసారి సంధించి అనంగుడు విడిచేసరికి, ఒక పూల బాణం నా గుండెల్లోంచి, దూసుకుని చిన్నదాని హృదిలో నాటుకొంది. నేను మనస్సులోనే ఒక్కసారి "అయం ముహూర్తః సుముహూర్తః" అని అనుకొని, రెండు భుజాలు పుచ్చుకుని, ఆ మన్మథ మొలకను నావైపుకు త్రిప్పుకున్నాను. మేము, తన్మయులై ఉన్న క్షణంబున 'చంద్ర శేఖర! చంద్రశేఖర పాహిమాం' అంటూ వినపడగానే, మేమునివ్వెరబోయి, నిలబడి, క్షణంలో దూరమయ్యాము. ఎదురుగా నాన్న నిలబడి ఉన్నాడు. శివపూజకోసం వచ్చిన ఆ పరమ శాంతమూర్తి మమ్మల్ని ఈ భంగిమలో చూడగానే, ప్రళయకాలరుద్రుడై నిప్పులు కురిపించాడు. ఆయన దగ్గరే ఫాలలోచనంగాని, త్రిశూలంగాని, ఉన్నట్టయితే, మమ్మల్ని యిద్దరిని, హతమార్చేవాడే. అదృష్టవంతులం అవి లేవు కాబట్టి బ్రతికిపోయాం.

"నా కడుపున చెడబుట్టావురా. ఏమిటో అని అనుకున్నాను. ఇంత అప్రాచ్యుడవని అనుకోలేదు. పవిత్రమైన దేవాలయందగ్గరా, నీరంకుపురాణాలు. ఛీ! నీ ముఖం నాకు చూపించకు" అంటూ ఆయన, గిరుక్కున వెనక్కి తిరిగి, స్వామి దర్శనంకూడా చెయ్యకుండా వెళ్ళిపోయాడు.

నాకు నిజంగానే చచ్చిపోదా మనిపించింది. సుందరి ముఖాన్న నెత్తురుచుక్క లేదు. భయంతో వణికిపోతోంది. కన్నీరు మున్నీరవుతోంది.

"ఊరుకో. ఏం ఫరవా లేదు" అని అన్నాను.

"పెద్దయ్యగారు చూశారు. మిమ్మల్నేం చేస్తారో!"

"నన్నేమీ చెయ్యరులే. భయపడక, యింటికి వెళ్లు" అంటూ ఆ మనిషిని పంపించాను.

నేను మాత్రం రాత్రి బాగా ప్రొద్దుపోయేదాకా గుళ్లోనే కూర్చొని, మెల్లగా యింటి ముఖం పట్టాను. ఇంటిదగ్గర జరగబోయే కొండ తలుచుకుని, మనస్సుకు చికాకు కలిగింది. నాన్న మీదకోపంకూడా వచ్చింది,—

"చిన్నది రవ్వంత దారిలోకి వస్తూంది. కృష్ణ రామాఅంటూ యింట్లో కూర్చోకుండా అప్పుడే యిక్కడ అవతరించాలా. వచ్చాడయ్యా, పోనీ, చూసినా చూడనట్టు వూరుకోకూడదు? ప్రణయసన్నివేశంలో ఉన్న ప్రేయసీప్రియులకు అండగా, పార్వతిదేవి యిచ్చిన శాపం యీయనకు తెలియదు కాబోలు. రెండు ప్రేమైకజీవులకు, ఎడబాటు, భయం కలిగించి, ఘోర శోకవాది, నరకాలకుపోయే, పాపం మూటగట్టుకున్నాడె. నన్ను కన్నవాడికి ఎంత ఆపద వచ్చింది. అమ్మా! పార్వతి, జగన్మాత... ఇది తెలియక చేసిన పాపం తల్లీ, కరుణించవమ్మా" అని ప్రార్థించాను.

ఇంటికి చేరేసరికి దీపపు వెలుగు కనిపిస్తోంది. రవ్వంత దగ్గరగానే, నన్ను కన్నవాళ్ళ కంఠాలు వినిపిస్తున్నాయి. నాన్న ఏదో అనేసరికి అమ్మ,

"అయినా వాడిని ఆడిపోసుకుని ఏం లాభం? ఏ వయస్సులో జరగవలసిన పని ఆ వయస్సులో జరుగకపోతే యింతే!"

"ఇంతకూ నాదే తప్పంటావు."

"నేనేం అనటంలేదు......దీన్ని గురించి రగడ చేసుకుంటె, అల్లరిపడేది మనమే"

"అయితే నోరు మూసుకుని, ఆ వెధవ చేసే తప్పుడు పనులన్నీ చూస్తూ ఊరుకోమంటావా?"

"మంచి సంబంధం చూసి పెళ్ళి చెయ్యమంటాను"

"ఇహ మనవాడికి పిల్ల నెవరిస్తారే?"

"మనమే యిల్లా యాగీ చేసుకుంటే, నిజంగానే యివ్వరు. ఉదయమే వెళ్ళి, వచ్చిన సంబంధం స్థిరపరుచుకు రండి."

అమ్మకు మనసార మ్రొక్కి, వసారాలో కటిక నేలనే నిద్రపోయాను.

మరునాడు ఉదయం నాన్న నన్ను చూసి మాట్లాడలేదు. నన్ను నమిలి మింగేద్దామన్నంత కోపంగా ఉన్నాడు. అమ్మ ముభావంగా ఉంది. ప్రొద్దున్నే ఊరువెళ్ళిన నాన్న రెండు రోజులదాకా తిరిగి రాలేదు. రావటం, వుత్తి చేతులతో తిరిగి రాలేదు. ఒక ఘనకార్యం సాధించివచ్చాడు. ఒక రాక్షసకన్యను నాకు వధువుగా నిర్ణయించి, తాంబూలాలు పుచ్చుకుని మరీ తిరిగి వచ్చాడు.

"అత్తయ్య చాలా మంచిది మామయ్యా"

"ఆకారం విషయం అబ్బే మనం చెప్పేది. మనస్సు మెత్తటిదేలే. నెల తిరగకుండానే, నేను, చెయినులుగారికి దశమగ్రహాన్ని అయ్యాను."

"మామా, మరి సుందరి?"

"లక్షణంగా పెళ్ళి చేసుకుని, గంపెడు పిల్లల్ని కన్నది."

"మరి తీరని నీ మక్కువ?"

"మాయక మనసున నిలిచింది. ఆ తలపే కదరా మనకు ఎప్పటికీ, తియ్యని కల"

"కృష్ణలీలలు అయ్యాయా?" అంటూ అత్తయ్య ఆరు కంఠాలతో పలుకరించింది.

ఆ పలుకరింపుకు, ఆ పరగాణాలోవుండే, పసిపిల్లలంతా, త్రాగే పాలు మాని, గుక్కపెట్టి ఏడవటం మొదలుపెట్టితే, వయస్సు మళ్లినవాళ్ళు, ఒక్క క్షణం హడిలి, "అర్జున, ఫాల్గుణ, కిరీటి, శ్వేతవాహన" అని జపం చేసుకుంటూ, పడని పిడుగునుంచి, కాపాడుకునే ప్రయత్నంలో ఉండగా, నేను, చేష్టలు దక్కి శిలనైపోతే, మామయ్యమాత్రం, చిరునవ్వు నవ్వి, చుట్ట యింకోకసారి తాపీగా పీల్చి, దూరంగా పారేసి,

"అంతా అయినట్టే. కాలిందీ మర్దనం ఒక్కటె మిగిలింది" అంటూ యింట్లోకి నడిచాడు. ★

శ్రీబాలాంజనేయప్రశ్న

వీరు మంత్రోపాళనాశక్తిచే భగవానుండైన వీరాంజనేయ స్వామివారిని, అంజనమందు సాక్షాత్కరింపచేసి ఆస్వామివారి వల్లనే. స్త్రీ పురుషాదులకు, సంతానఫలితములు, రోగములు, గ్రహప్రయోగబాధలు, వివాహవిషయములు, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకి, చోర గ్రస్తముగాపోయిన సొమ్ము, విడిపోయిన భార్యాభర్తల సమాగమము వగైరాలలో

మీరు కోరిన యే 5 ప్రశ్నలకైన వెంటనే వ్రాసి పంపగలరు. 2 రూ॥ M.O. చేయండి. నెలలు వారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము 2 రూ॥ పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును. హనుమాన్ జ్యోతిషాలయము, 10వలైను, అరండల్ పేట, గుంటూరు-2.